News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :204 | ఖమ్మం | గురువారం సెప్టెంబర్ 4, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad





- పంపకాల్లో తేడాలొచ్చే గొడవలు
- మాకు సంక్షేమ పథకాలు అమలుచేసే పని ఉంది
- కేసీఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- భద్రాద్రి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ముఖ్యమంత్రి

## మీ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దు..

### ఆ కుటుంబంలో చిచ్చుపెట్టింది దోపిడీ సొమ్మే



'నూట పది నెలలు అధికారంలో ఉండి.. నెలకు రూ.1,000 కోట్లకు తగ్గకుండా రూ.లక్ష కోట్లకు పైగా దోచుకున్నారు. పంపకాల్లో తేడాలు రావటంతో ఆయన పిల్లలు కత్తులతో పొడుచుకునే పరిస్థితికి వచ్చారు. ఏం సంతోషమయ్యా.. ఆ తండ్రికి? ఇల్లు, ఫాంహౌస్, వ్యాపారం.. ఇలా అన్నీ ఇచ్చినా పిల్లలకు ప్రశాంతత, ఆనందం ఇవ్వగలిగారా? దోపిడీ సొమ్ము ఇవాళ ఆ కుటుంబంలో చిచ్చుపెట్టింది. వారు కొట్లాడుకొంటూ...

వివరాలు 2లో..



## వివరణ అడగకుండా
# ఉరి తీశారు!
### హరీశ్ రావు అవినీతి వల్లే సీబీఐ కేసు

- హరీశ్, సంతోష్ను పక్కన పెడ్డేనే పార్టీ బాగుపడ్డది
- రామన్నా జాగ్రత్త.. ఆయన ట్రబుల్ షూటర్ కాదు ట్రబుల్ క్రియేటర్
- 2018 ఎన్నికల్లో 27 మంది ఎమ్మెల్యేలకు హరీశ్ ఫండింగ్
- కాళేశ్వరంలో అవినీతి డబ్బే వాళ్లకు హరీశ్ ఇచ్చారు
- కేసీఆర్ను, పార్టీని కాపాడాలని కేటీఆర్కు విజ్ఞప్తి చేస్తున్న
- మా నాన్న, అన్న, పార్టీ మీద నాకెందుకు కోపం
- హుజూరాబాద్ ఉప ఎన్నిక ఓటమికి హరీశే కారణం
- ఆయన నక్క జిత్తుల వేషాలు కేసీఆర్ గమనించాలి
- నేరేళ్ల ఘటనకు కారణం సంతోష్.. బద్నామైంది కేటీఆర్
- గ్రీన్ ఇండియా ఛాలెంజ్తో ఫారెస్ట్ ల్యాండ్ కొట్టేసే ప్లాన్
- పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి కోట్ల ఆస్తులెక్కడివి?
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

"కేసీఆర్, కేటీఆర్, నేను.. ముగ్గురిదీ రక్త సంబంధం. పదవులు పోతేనో.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తేనో పోయే బంధం కాదు. కానీ, ఎవరైతే దురుద్దేశపూరిత భావాలతో పార్టీలో ఉంటారో.. కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచనతో ఉంటారో.. ఆ వ్యక్తులకు కావాల్సిందల్లా మేం ముగ్గురం కలిసి ఉండొద్దు. మా కుటుంబం విచ్ఛిన్నమైతేనే వారికి అధికారం వస్తుంది. అందులో భాగంగా మొదట నన్ను పార్టీ నుంచి పంపించేశారు. కానీ, రేపటిరోజు ఇదే ప్రమాదం రామన్న(కేటీఆర్)కు, మీకూ(కేసీఆర్) పొంచి ఉంది. దయచేసి మీ చుట్టూ ఏం జరుగుతోందో చూసుకోండి నాన్నా! అల్టిమేట్‌గా భారత రాష్ట్ర సమితిను హస్తగతం చేసుకోవడానికి, మన కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసేందుకు జరుగుతున్న కుట్రలో భాగంగానే.. నన్ను పార్టీ నుంచి పంపేలా చేశారు" అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. '20 ఏళ్లు పార్టీ కోసం పనిచేసిన నా భాగస్వామ్యమేమీ భారత రాష్ట్ర సమితిలో లేదా? కేవలం హరీశ్, సంతోష్‌ల



## విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనం ఎందుకు తినరు?

- అలా తింటేనే నాణ్యత పెరుగుతుంది
- హైకోర్టు వ్యాఖ్య
- పిల్లలకు అందిస్తున్న మెనూ వివరాలు సమర్పించాలని ఆదేశం

వివరాలు 2లో..

## భారత్ సుంకాలు విధిస్తూ చంపేస్తోంది

- చైనా, బ్రెజిల్ కూడా భారీగా సుంకాలతో విరుచుకుపడుతోందన్న ట్రంప్
- తమ దేశ వస్తువులపై ఆయా దేశాలు అధిక టారిఫ్ విధిస్తున్నాయని విమర్శ
- అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశం భారత్ అని ఆరోపణ

వివరాలు 2లో..





## కవిత.. కేసీఆర్ విడిచిన బాణం..

- కాళేశ్వరం విచారణ నుంచి ప్రజల దృష్టిని మళ్లించే నాటకం
- వాటాల పంపకాల్లో తేడాల వల్లనే కవిత రాద్ధాంతం
- హరీశ్, సంతోష్ వెనుక ఉండాల్సిన ఖర్మ మాకేంటి?
- మేము ప్రజల వెంట ఉన్నామని వెల్లడి

వివరాలు 2లో..



## బీఆర్ఎస్ దగాకోరు పార్టీ..

### పంపకాల్లో తేడాల వల్లే ఆ పార్టీలో సంక్షోభం

- తెలంగాణ సెంటిమెంట్‌ను వాడుకున్నారన్న మాధవ్
- అవినీతికి పాల్పడిన ఏ పార్టీకైనా ఇదే గతి పడుతుందని వ్యాఖ్య
- బీఆర్ఎస్ ప్రస్తుత పరిస్థితికి అంతర్గత విభేదాలే కారణమన్న మాధవ్

వివరాలు 2లో..

## జీఎస్టీ బొనాంజా

- ఇక రెండు శ్లాబులే.. 5, 18 శాతాలు మాత్రమే
- 12%, 28% కనుమరుగు
- తల నూనెలు, టీవీలు, ఆరోగ్య బీమాపై తగ్గనున్న భారం
- ఖరీదైన కార్లు, పొగాకు ఉత్పత్తులపై 40% వడ్డన
- ఈ నెల 22 నుంచి అమల్లోకి కొత్త మార్పు

వివరాలు 2లో..





## హైదరాబాద్‌లో గణేశ్ మహా నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

- వినాయక నిమజ్జనానికి 29 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్న హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్
- బాలాపూర్ నుంచి ప్రధాన ఊరేగింపు మార్గంలో ప్రత్యేక చర్యలు
- మిలాద్ ఉన్ నబి, అమిత్ షా పర్యటన నేపథ్యంలో అదనపు భద్రత
- ట్యాంక్ బండ్‌పై ఏర్పాట్లు లేవంటూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆగ్రహం
- వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదని హెచ్చరిక

వివరాలు 2లో..

## కాంగ్రెస్, బీజేపీ కలిసి
# కుట్ర చేస్తున్నాయి



- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు
- కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్న కేటీఆర్
- సీబీఐ బీజేపీ జేబు సంస్థ అని రాహుల్ గాంధీ చెబుతున్నారన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించారని విమర్శ

కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీఆర్ఎస్ మీద కుట్ర చేస్తున్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో కేటీఆర్ సమక్షంలో పినపాక నియోజకవర్గం, మణుగూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని అన్నారు.ప్రతి రైతూ అప్పటి రోజులే బాగుండేవని చెబుతున్నారని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా హుస్సేన్ సాగర్ వంటివి రోజుకు రెండు నింపవచ్చని

వివరాలు 2లో..

## కాళేశ్వరం టాపిక్ డైవర్ట్ చేయనికే
# కవిత రాజీనామా డ్రామా

- బీఆర్ఎస్ పార్టీకి కవిత రాజీనామా చేయడంపై స్పందించిన బండి సంజయ్
- కవిత బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తే ఏమిటని వ్యాఖ్య
- కాళేశ్వరం అవినీతి నుండి దృష్టి మరల్చేందుకు కవిత అంశం వచ్చిందన్న సంజయ్
- ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు అప్పగించడం లేదని ప్రశ్న

వివరాలు 2లో..



## కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం



వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరానికి సమీపంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. తీవ్ర అల్పపీడనం... పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ గురువారం నాటికి ఉత్తర ఒడిశా, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనించే

వివరాలు 2లో..

# భారత్ సుంకాలు విధిస్తూ చంపేస్తోంది

తమపై పలు దేశాలు సుంకాలు విధిస్తూ చంపేస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. "చైనా సుంకాలతో చంపేస్తోంది. భారతదేశం కూడా టారిఫ్ లతో మమ్మల్ని చంపుతోంది. బ్రెజిల్ కూడా భారీగా సుంకాలు విధిస్తోంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. స్కాట్ జెన్నింగ్స్ రేడియో షో ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, టారిఫ్‌ల గురించి తనకు తెలిసినంతగా మరే దేశానికి అర్థం కాదని అన్నారు. భారత్‌పై 50 శాతం టారిఫ్ విధించడాన్ని ఆయన సమర్థించుకున్నారు.తమ దేశ వస్తువులపై ఆయా దేశాలు అత్యధిక టారిఫ్ విధిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తమ వస్తువులపై సుంకాలు ఉండవని ఢిల్లీ అంగీకరించిందని ఆయన అన్నారు. తాను తీసుకున్న చర్యలతో ఆయా దేశాలు టారిఫ్‌లపై దిగి వస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశం భారత్ అని ఆయన ఆరోపించారు. తాను చర్యలు తీసుకోకపోతే వారు దిగి వచ్చేవారు కాదని అన్నారు. అందుకే సుంకాలు ఉండాలని, తద్వారా ఆర్థికంగా బలపడతా మని ఆయన వ్యాఖ్యానించారు. వివిధ దేశాలపై విధిస్తున్న టారిఫ్‌లు అక్రమమని ఓ ఫెడరల్ అప్పీల్ న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలపై కూడా ట్రంప్ స్పందించారు. ఈ కేసును ఇతర దేశాలు స్పాన్సర్ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

# బీఆర్ఎస్ దగాకోరు పార్టీ..

బీఆర్ఎస్ పార్టీపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ప్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ సెంటిమెంట్‌ను ఆసరాగా చేసుకుని బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు పంపకాల్లో తేడాలు రావడంతోనే ఆ పార్టీ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆయన ఆరోపించారు. అవినీతికి పాల్పడిన ఏ పార్టీకైనా చివరికి ఇలాంటి గతే పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు.తెలుగు రాజకీయాల్లో బీఆర్ఎస్ ఒక దగాకోరు పార్టీ అని మాధవ్ అభివర్ణించారు. ఆ పార్టీలో ప్రస్తుతం నెలకొన్న గందరగోళానికి అంతర్గత విభేదాలే కారణమని అన్నారు.

ఒకవైపు బీఆర్ఎస్‌పై ఇతర పార్టీల నుంచి విమర్శలు వెల్లువెత్తుతుండగా, మరోవైపు పార్టీలో అంతర్గతంగానూ సంక్షోభం కొనసాగుతోంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్సీ కవిత... ఈరోజు తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేసీఆర్ స్ఫూర్తితో ప్రజా సమస్యల కోసం పోరాడటం, సామాజిక తెలంగాణ ఆవశ్యకత గురించి మాట్లాడటం ఎలా పార్టీ వ్యతిరేక చర్య అవుతుందని ప్రశ్నించారు. ఎలాంటి వివరణ కోరకుండా తనను సస్పెండ్ చేయడం తీవ్రంగా బాధించిందని అన్నారు.

## మీ పంచాయితీలోకి మమ్మల్ని లాగకండి

- మొదటి పేజీ తరువాయి

వారి వెనకాల మేమున్నామని అంటున్నారు' అని పరోక్షంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పంపకాల్లో పంచాయితీ వస్తే కుటుంబ పెద్ద లేదా కులపెద్ద దగ్గరికి వెళ్లాలి. మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగకండి. భారత రాష్ట్ర సమితి అనే పాములో కాలకూట విషముంది. తమను దోచుకునే అనకొండ అని 2023 డిసెంబరులోనే ఆ కాలనాగును ప్రజలు కట్టెతో కొట్టి చంపారు. చచ్చిన పామును కొట్టాల్సిన అవసరం మాకు లేదు. మాకు సంక్షేమ పథకాలు అమలుచేసే పని ఉంది" అని అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. అనంతరం అదే మండలం దామరచర్లలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. కాంగ్రెస్ చేపడుతున్న పథకాలను చెబుతూ భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలోని వైఫల్యాలను ఎండగట్టారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు.

**ఆత్మగౌరవ పండగ**

బెండాలపాడులో ఇళ్ల లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం చూశానని, ఇది వారు నిర్వహించుకొనే పండగ మాత్రమే కాదని.. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవ పండగ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. "భారత రాష్ట్ర సమితి పాలనలో రెండు పడక గదుల ఇల్లు వస్తుందేమో.. బంధువులు, ఇతరుల ముందు గౌరవంగా బతకవచ్చని పేదలు ఎదురుచూసినా ఫలితం లేకపోయింది. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో వారి కల సాకారమైంది. పేదలు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. పేదలకు ఇళ్లు ఇచ్చి వారి ఆత్మగౌరవం నిలబెట్టిన పార్టీ కాంగ్రెస్.

పొంగులేటి సమర్థ మంత్రి తనకు ఫలానా శాఖ కావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడగలేదు. కొరివి దెయ్యాలను పాతరేయాలంటే 'భూభారతి' తేవాలని, అలాగే పేదలకు ఇళ్లు కట్టించాలని, అందుకు రైతు బిడ్డ ఉండాలని నిర్ణయించుకొని దిల్లీలో అధిష్ఠానాన్ని ఒప్పించి రోజుకు 18 గంటలు పనిచేసే పొంగులేటికి రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల బాధ్యతలను అప్పగించాం. కేసీఆర్ సంగతి చూడటానికి నాకు సమయం ఉండాలని, సమర్థుడైన శ్రీనన్నకు ముఖ్య శాఖలు ఇచ్చాం. అంచనా తప్పలేదు. 20 నెలల్లోనే పేదలకు న్యాయం చేశారు. 'భూభారతి' ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించారు. 4.50 లక్షల మంది పేదలకు ఎలాంటి తప్పుల్లేకుండా గృహాలు ఇస్తున్నాం. వీటిలో 2,05,297 గృహాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. రాబోయే పదేళ్లలో అర్హులందరికీ సొంతిళ్లు నిర్మిస్తాం. మొత్తం 25,35,964 మంది రైతులకు రూ.25,617 కోట్ల రుణాలు మాఫీ చేశాం. ఇవన్నీ ఇందిరమ్మ రాజ్యంతో సాధ్యమయ్యాయి.

**చదువు ఒక్కటే మార్గం**

పేదలు బాగుపడాలంటే చదువు ఒక్కటే మార్గం. అందుకే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెడుతున్నాం. రూ.20 వేల కోట్లను పాఠశాలల నిర్మాణానికి వెచ్చిస్తున్నాం. వీటిల్లో చేరే వారిని ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగాలు సాధించేలా తీర్చిదిద్దుతాం. పేదలు పరిపాలన బాధ్యతలు చేపట్టాలి. వైద్యులు, ఇతర ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలి. పది మందికి సాయం చేసే స్థితికి ఎదగాలి. అందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**సొంతిళ్లు ఎలా ఉన్నాయ్...**

బెండాలపాడులో గృహప్రవేశం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు బచ్చలి రమణ, బచ్చలి నర్సమ్మ కుటుంబాలకు సీఎం రేవంత్ నూతన వస్త్రాలు అందజేశారు. సొంతిళ్లు ఎలా ఉన్నాయని అడిగారు. పూరిగుడిసెల్లో నివసించే తమకు.. ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి ముఖ్యమంత్రి మా గృహప్రవేశానికి రావటం ఆనందంగా ఉందని లబ్ధిదారులు బదులిచ్చారు. సీఎంకు పాయసం అందించారు. రమణ ఇంటి ఆవరణలో సీఎం కొబ్బరి మొక్క నాటారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పైలాన్‌ను ఆవిష్కరించారు.

## కవిత.. కేసీఆర్ విడిచిన బాణం..

కవిత.. కేసీఆర్ విడిచిన బాణం అని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్?గౌడ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్ కుటుంబం కొత్త నాటకం ఆడుతోందని ఆయన ధ్వజమెత్తారు. బుధవారం (సెప్టెంబర్ 03) ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. పదేండ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాల్లో ఆమె ఒకరని, అలాంటిది కవిత ప్రమేయం లేకుండా కాళేశ్వరం అవినీతి జరిగిందా? అని ఆయన ప్రశ్నించారు. దోచుకొని.. దాచుకొని.. ఇప్పుడు నీతి వ్యాఖ్యలు మాట్లాడడం విచారకరమన్నారు. ఐదేండ్ల ముందే కవిత రాజీనామా చేసుంటే ప్రజలు ఆమెను నమ్మేవారని అన్నారు. వాటాల పంపకాల్లో తేడాల వల్లనే కవిత ఈ రాద్ధాంతం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "హరీశ్ రావు, సంతోష్ వెనుక ఉండాల్సిన ఖర్మ మాకేంటి. మేము ప్రజల వెంట ఉన్నాం"అని మహేశ్?గౌడ్?స్పష్టం చేశారు. అవినీతిపరుల విషయంలో తలదూర్చమని, అలాంటి వారందరినీ ఒకే కోణంలో చూస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై కవిత అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. "కవిత అమెరికా నుంచి రాగానే ఆమె పంథాను ఎందుకు మార్చుకున్నారు. మొదట కేటీఆర్ పై ఎక్కుపెట్టిన బాణం ఆ తర్వాత హరీశ్ పైకి ఎలా మళ్లింది"అని మహేశ్?గౌడ్?ప్రశ్నించారు.

# వివరణ అడగకుండా ఉరి తీశారు!

- మొదటి పేజీ తరువాయి

భాగస్వామ్యమే ఉందా? వారు మేక వన్నె పులులు నాన్నా! ఒక కుమార్తెగా విజ్ఞప్తి చేస్తున్నా.. వాళ్లను ఉండనిస్తే.. పార్టీ ఎలా ఉంటుందో ఆలోచన చేయండి' అని కవిత పేర్కొన్నారు. బుధవారమిక్కడ తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

**వారు మన మంచి కోరుకునే వారు కాదు**

"నీ చెల్లిని.. ఒక మహిళా ఎమ్మెల్సీని. మన పార్టీ ఆఫీసులో కూర్చొని నా మీద కుట్ర జరుగుతోందని స్వయంగా చెప్పినా.. కార్యనిర్వాహక అధ్యక్షుడైన మీరు(కేటీఆర్) కనీసం ఫోన్ చేయరా? కేసీఆర్ బిడ్డనైన నేను మాట్లాడితేనే స్పందన రాలేదంటే.. ఇక సాధారణ మహిళా నాయకులు, కార్యకర్తలకు అన్యాయం జరిగితే.. రెస్పాన్స్ వస్తుందా? నన్ను సస్పెండ్ చేయగానే.. అక్కడ మహిళా నాయకులు కూర్చొని గొంతు విప్పే అవకాశం లభించడం సంతోషంగా అనిపించింది. ఇటువంటి అంతర్గత ప్రజాస్వామ్యం రావాలనే నేను కోరుకున్నా. కోటరీల అడ్డంకులు లేకుండా యాక్సెస్ రావాలి. అన్నా! ఈ రోజు హరీశన్న, సంతన్న(సంతోష్‌రావు) మీతో బాగున్నట్టు నటించొచ్చు. కానీ, వారు మన మంచి కోరుకునే వారు కాదు. వాళ్లను దూరం పెట్టి.. కరడుగట్టిన తెలంగాణ ఉద్యమకారులను దగ్గరకు తీసుకొని.. ప్రజల వద్దకు పోతేనే.. మన పార్టీ బతుకుతుంది. నాన్న పేరు బాగుంటుంది. ఈ రోజు నాన్నపై సీబీఐ కేసు వచ్చిందంటే.. అది కేవలం హరీశ్‌రావు, సంతోష్‌రావుల అవినీతి వల్లే.

**ఆయనే సమస్య సృష్టించి.. పరిష్కరించినట్లు చేస్తారు**

హరీశ్‌రావు ట్రబుల్ షూటర్ అని గొప్పలు చెప్పుకొంటారు. కానీ, నిజానికి ఆయనే ట్రబుల్ సృష్టించి, ఆయనే పరిష్కరించినట్లు చేస్తారు. దానికి తాజా ఉదాహరణ.. ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ ఒక్కరే అభ్యర్థిని పెట్టాలని భావించింది. కానీ, హరీశ్‌రావు అంతర్గతంగా భాజపా వాళ్లతో మాట్లాడుకొని.. మీరు మద్దతు ఇస్తే.. మామయ్యతో మాట్లాడి రెండో అభ్యర్థిని నిలబెడతా అని చెప్పారు. అప్పటికే మన పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు పోయిన తర్వాత.. రెండో అభ్యర్థిని పెడితే ఎంత గందరగోళం ఏర్పడుతుంది? నాకు ఒక భాజపా ఎమ్మెల్యే ఫోన్ చేసి ఈ విషయం చెబితే.. నేరుగా కేసీఆర్‌కే ఫోన్ చేసి అడిగాను. ఒక్కరే అభ్యర్థిని పెడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని సదరు భాజపా ఎమ్మెల్యేతో చెప్పాను. 2018 ఎన్నికల్లో హరీశ్‌రావు 20-25 మంది ఎమ్మెల్యేలకు పార్టీ ఇచ్చిన డబ్బులు కాకుండా.. అదనంగా నిధులు ఇచ్చారు. ఆయనకు అన్ని డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి? వంద శాతం అవి కాళేశ్వరం అవినీతి డబ్బులే. అయినా, అదనంగా ఎమ్మెల్యేలకు డబ్బులివ్వాల్సిన అవసరం ఏమొచ్చింది? 2009లో రామన్నను సిరిసిల్లలో ఓడించడానికి రూ.60 లక్షలు పంపించారు. గజ్వేల్‌లో కేసీఆర్‌ను ఓడించడానికిం

ప్రయత్నించారు. నన్ను నిజామాబాద్‌లో ఓడించడానికి కుట్ర పన్నారు. ఒకవైపు కేసీఆర్ కుటుంబాన్ని ఓడించాలి.. మరోవైపు కేసీఆర్ పేరుతో వచ్చే ప్రయోజనాలను మాత్రం పొందాలని చూస్తున్నారు. హరీశ్‌రావు కారణంగానే జగ్గారెడ్డి, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, రఘునందన్‌రావు, మైనంపల్లి, విజయశాంతి, విజయరామారావు, ఈటల రాజేందర్ లాంటి వాళ్లు పార్టీ నుంచి వెళ్లారు. కేటీఆర్ నియోజకవర్గం పరిధిలోని నేరెళ్లలో ఇసుక లారీ ప్రమాదంలో ఒక దళిత బిడ్డ చనిపోయిన ఘటనలో.. సీఎంఓ నుంచి సంతోష్‌రావు ఫోన్ చేయించి పోలీసుల చేత ఏడుగురు దళిత బిడ్డలను తీవ్రంగా కొట్టించారు. చెడ్డపేరు రామన్నకు వచ్చింది. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పేరిట కోట్లు దండుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీశ్‌రావు, సంతోష్‌రావు, శ్రవణ్‌రావుల పాత్ర ఉంది. ఇలాంటి వారిని పక్కనబెట్టుకొని.. నిజాలు మాట్లాడే నన్ను బయటకు పంపితే పార్టీ బాగుంటుందా?

# హైదరాబాద్‌లో గణేశ్ మహా నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

హైదరాబాద్‌లో సెప్టెంబరు 6న జరగనున్న గణేశ్ మహా నిమజ్జన వేడుకల కోసం పోలీస్ శాఖ సర్వం సిద్ధం చేస్తోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ మేరకు దాదాపు 29 వేల మంది పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.గడిచిన నెల రోజులుగా వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేస్తున్నామని సీపీ తెలిపారు. నిమజ్జన ఊరేగింపు ప్రధాన మార్గమైన బాలాపూర్ రూట్‌ను స్వయంగా పరిశీలించినట్లు చెప్పారు. ఊరేగింపు వాహనాలకు చెట్లు, విద్యుత్ వైర్లు అడ్డు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. రోడ్లపై గుంతలు లేకుండా చూడాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించినట్లు వివరించారు. వర్ష సూచన ఉన్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. బందోబస్తు కోసం నగరంలోని 20 వేల మంది పోలీసులతో పాటు, ఇతర జిల్లాల నుంచి 9 వేల మంది సిబ్బందిని రప్పిస్తున్నట్లు సీపీ ఆనంద్ పేర్కొన్నారు. వీరికి అదనంగా కేంద్ర బలగాలు కూడా సహకరిస్తాయని తెలిపారు. ఇదే సమయంలో సెప్టెంబర్ 6న మిలాద్ ఉన్ నబి ఊరేగింపు, 14న మరో ర్యాలీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటన కూడా ఉన్నాయని, వాటన్నిటికీ పటిష్టమైన భద్రత కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. నగరంలోని సమస్యాత్మక ప్రాంతాలను ఇప్పటికే గుర్తించామని, అక్కడ క్రైమ్ టీమ్స్ నిరంతరం గస్తీ కాస్తాయని చెప్పారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను పూర్తి చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇదిలా ఉండగా, నగరంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ముఖ్యంగా ఏళ్ల తరబడి నిమజ్జనాలు జరుగుతున్న ట్యాంక్ బండ్‌పై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదని ఆరోపించింది. దీనివల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేసింది. గత 45 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని గౌరవించి, యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో భక్తులతో కలిసి ఆందోళన చేపడతామని సమితి హెచ్చరించింది.

# విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనం ఎందుకు తినరు?

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయుల్లో ఒకరు ఎందుకు మధ్యాహ్న భోజనం తినకూడదని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఉపాధ్యాయులు అలా చేస్తే విద్యార్థులకు శుభ్రమైన, నాణ్యమైన సురక్షిత భోజనం అందే అవకాశం ఉందని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆహారాన్ని ప్రమాణాలకు అనుగుణంగా అందించడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలంది. అంతేగాకుండా విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను సమర్పించాలంటూ విచారణను 19కి వాయిదా వేసింది. జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకపోవడాన్ని .సవాలు చేస్తూ కె.అఖిల్ శ్రీగురుతేజ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు."కాగితాల్లోను, కోర్టుల్లోను ప్రభుత్వం చెబుతున్నట్లుగా క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదు. ఒక పాఠశాలలో కలుషిత ఆహారంతో 111 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు" అని వివరించారు. అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. "దురదృష్టవశాత్తు కొన్ని అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నాయి. కారం ఎక్కువ కావడంతో ఓ చోట 111 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు. దీనికి బాధ్యుడైన వంట మనిషిని ప్రభుత్వం తొలగించింది. మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించడానికి ప్రభుత్వ ప్రతినిధితో కమిటీని ఏర్పాటు చేసింది" అని తెలిపారు. ఈ దశలో ధర్మాసనం జోక్యం చేసుకుంటూ ప్రతి రోజు ఉపాధ్యాయుల్లో ఒకరు.. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తే బాగుంటుందని సూచించింది. "వంట పనుల్లో విద్యార్థులను భాగస్వాములను చేయొచ్చు. గతంలో ఇలాగే ఉండేది. ఇది పని చేసేవారిపట్ల విద్యార్థుల్లో గౌరవాన్ని పెంచుతుంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం" అని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. దీనిపై ఏఏజీ స్పందిస్తూ.. అలా చేస్తే పిల్లలను బాలకార్మికులుగా వినియోగిస్తున్నారంటూ విమర్శలు వస్తాయన్నారు.

# జీఎస్టీ బొనాంజా

దిల్లీ: వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కీలక మార్పులు రానున్నాయి. ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల బదులు ఇకపై రెండే కొనసాగనున్నాయి. వాటిలో ఒకటి 5% కాగా రెండోది 18%. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు పదిన్నర గంటలసేపు కొనసాగిన జీఎస్టీ పాలకమండలి 56వ సమావేశం ఈ నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం 12%, 28% పన్ను శ్లాబులు ఇక ఉండవు. గుట్కా, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లపై మినహా మిగిలిన ఉత్పత్తులపై పన్ను మార్పులు ఈ నెల 22 నుంచే అమల్లోకి రానున్నాయి. తలనూనెలు, కార్న్‌ఫ్లేక్స్, టీవీలు, వ్యక్తిగత ఆరోగ్య ఉత్పతులు, జీవిత బీమా పథకాలు వంటివాటిపై పన్ను తగ్గనుంది. రోటీ, పరోటాలపై జీఎస్టీ సున్నా. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. ఖరీదైన కార్లు, పొగాకు ఉత్పత్తులు-సిగరెట్లపై ప్రత్యేకంగా 40% స్లాబును ప్రతిపాదించారు. దాదాపుగా వ్యక్తిగత వస్తువులన్నింటికీ పన్ను తగ్గించడం ద్వారా దేశీయ వినిమయాన్ని పెంచి.. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్టీ రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. అన్ని నిర్ణయాలనూ ఏకాభిప్రాయంతో తీసుకున్నామని, ఏ ఒక్క రాష్ట్రం వీటిని వ్యతిరేకించలేదని నిర్మలా సీతారామన్ విలేకరుల సమావేశంలో తెలిపారు.

**ఇతరాలు**

సిమెంటుపై జీఎస్టీ 28% నుంచి 18 శాతానికి పరిమితం.

హస్తకళా ఉత్పత్తులు, పాలరాయి, గ్రానైట్ దిమ్మెలపై జీఎస్టీ 5 శాతమే.

విద్యుత్తు వాహనాలపై 5% పన్ను కొనసాగనుంది.

రేస్ క్లబ్బులు, లీజింగ్/ రెంటల్ సేవలు, క్యాసినోలు, జూదం, గుర్రపు పందేలు, లాటరీ, ఆన్‌లైన్ మనీ గేమింగ్‌పై 40% పన్ను పడుతుంది. స్లాబుల మార్పు వల్ల రూ.48,000 కోట్ల మేర ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతుందని రెవెన్యూ శాఖ కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవ తెలిపారు.

**ప్రజల జీవితాలు మెరుగుపడతాయి**

**'ఎక్స్'లో ప్రధాని నరేంద్ర మోదీ**

సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకోవడం ఆనందదాయకం. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుంది.

# కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం

మొదటి పేజీ తరువాయి

అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. వీటి ప్రభావంతో గురువారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని తెలిపింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో శుక్రవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అమరావతి వాతావరణ కేంద్రం, విపత్తుల నిర్వహణ సంస్థలు పేర్కొన్నాయి. అనకాపల్లి, విశాఖపట్నం, కాకినాడ, విజయనగరం, పార్వతీపురం మన్యం, ఏలూరు తదితర జిల్లాల్లో బుధవారం తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా సాయంత్రం ఆరు గంటల వరకు అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో 54 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

విశాఖలో దంచికొట్టిన వాన: విశాఖలోని గాజువాకలో భారీ వర్షం కురవడంతో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పాతగాజువాక సిగ్నలింగ్ సెంటర్ నుంచి బస్‌స్టాప్ వరకూ హైవే జలదిగ్బంధంలో చిక్కుకుంది. గాజువాక 70వ వార్డు టీవీఎన్ కాలనీలో ఓ ఇంటి ప్రహరీ కూలిపోయింది. జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయాన్ని వర్షపు నీరు చుట్టుముట్టింది.

# కాళేశ్వరం టాపిక్ డైవర్ట్ చేయనికే కవిత రాజీనామా డ్రామా

కాళేశ్వరం అంశం డైవర్ట్ చేయడానికే కవిత రాజీనామా డ్రామా ఆడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేయడంపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కవిత రాజీనామా డ్రామాతో కాళేశ్వరం ఇష్యూను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. అసలు కవిత రాజీనామా చేస్తే ఎంతా.. చేయకపోతే ఎంతా అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో పక్కా అవినీతి జరిగిందని, కేసీఆర్ సొంత బిడ్డ కవిత కూడా ఇదే విషయం చెప్పిందన్నారు. భూమి మీద జరిగిన అతిపెద్ద అవినీతి కాళేశ్వరం ప్రాజెక్ట్ అని ఆరోపించారు బండి సంజయ్. పార్టీ వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడుతున్నారన్న కారణంతో కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ వేటు వేయడంతో కవిత ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్?కు పంపించారు. శాసన మండలి సభ్యత్వానికి రిజైన్ చేసిన లేఖను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి పంపించారు. హరీష్ రావు, సంతోష్ రావే కుట్ర చేసి తనను సస్పెండ్ చేసేలా కుట్ర చేశారని కవిత ఆరోపించారు.

## కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి

మొదటి పేజీ తరువాయి

ఆయన అన్నారు. కేసీఆర్ ఆ ప్రయత్నమే చేశారని చెప్పారు. అంతటి గొప్ప కాళేశ్వరం కట్టిన కేసీఆర్‌పై సీబీఐ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఐ అనేది బీజేపీ జేబు సంస్థ అని రాహుల్ గాంధీ చెబుతుంటే, రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించారని విమర్శించారు.

తెలంగాణ పచ్చబడుతుంటే కొందరి కళ్లు ఎర్రబడుతున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుపడుతుంటే, ప్రజలు అనుక్షణం కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటుంటే కొందరికి నచ్చడం లేదని అన్నారు. తెలంగాణలో దరిద్రం తాండవిస్తేనే తమ రాజకీయం సాగుతుందని కొంతమంది భావిస్తున్నారని విమర్శించారు.

## పీ సీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత...





**సెప్టెంబర్ 3 ( సీ కే న్యూస్)** మంచిర్యాల జిల్లా జన్నారం :పొనకల్ గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సులువా పోశెట్టి కుటుంబానికి పీసీఆర్ పూర్ణచంద్రావు పౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం 50 కేజీల బియ్యన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, చిట్యాల సత్యం, తదితరులు పాల్గొన్నారు


## అనారోగ్యంతో జర్నలిస్టు కన్ను మూత



**సెప్టెంబర్ 03 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం చేగుంట పట్టణానికి చెందిన దిశా దినపత్రిక విలేకర్ కర్రె ప్రకాష్, (52) మృతి చెందాడు గత కొన్ని నెలల నుండి ఆరోగ్యంతో బాధపడుతూ బోన్ క్యాన్సర్ వ్యాధితో కొంత కాలంగా ఇబ్బందులు ఎదుర్కొని ప్రైవేట్ హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందారు, వారి అంత్యక్రియలు 03, 09, 25 బుధవారం నాడు చేగుంటలో అంత్యక్రియలు జరుగునున్నట్లు మృతుడు ప్రకాష్ సోదరుడు కర్రే రవి తెలిపారు మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు, దిశ దినపత్రిక జర్నలిస్ట్ ప్రకాష్ అన్న మృతి పట్ల చేగుంట మండల్ జర్నలిస్ట్ సభ్యులు సంతాపం తెలియజేస్తూ, వారు చేగుంట మండలంలో అనేకమైన గ్రామాలలో పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారు, మరొకసారి వారి మృతికి సంతాపం తెలిపారు,



**మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 3 ( సీ కే న్యూస్)**స్వచ్ఛ ఏవం హరిత్ విద్యాలయం రేటింగ్ పైన మండలంలోని అన్ని యజమాన్యాల పాఠశాలల మరియు జూనియర్ కళాశాలల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జన్నారం బాయ్స్ హై స్కూల్ నందు మండల విద్యాధికారి ఎన్ విజయకుమార్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి డిఆర్పిలుగా తుంగూరు గోపాల్, మధుకర్ వ్యవహరించి పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన మరియు పాఠశాల పరిశుభ్రత ల గురించి సంబంధించిన వివరాలను %హూఎం=% అనే మొబైల్ యాప్ యందు వివరాలు నమోదు చేయవలసి ఉంటుంది దీనికిగాను ప్రతి పాఠశాలకు ఒక రేటింగ్ వస్తుంది ఆ రేటింగ్ ఆధారంగా జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, మరియు జాతీయ స్థాయిలో పాఠశాలలు ఎంపిక చేసి జాతీయ స్థాయికి ఎంపిక చేసిన పాఠశాలకు లక్ష రూపాయల నగదు తో పాటు ప్రశంస పత్రం అందించబడుతుంది. శిక్షణ కార్యక్రమంలో %జ్రా% లు నీలం శేఖర్, దయాకర్, శివకుమార్, రవి,బుచ్చన్న లు పాల్గొనడం జరిగింది



**( సీ కే న్యూస్)**మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండల్ కర్ణమామిడి గ్రామంలో 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ గ్రామ కార్యదర్శి వెంకట్ స్వామి



**మంచిర్యాల. సెప్టెంబర్ 3 ( సీ కే న్యూస్)** మంచిరాల గోదావరి నది పై వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు,శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్,జైపూర్ శ్రీరాంపూర్ ఎస్ఐ లు.

# ప్రాజెక్టులోకి వరద ఇన్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**సెప్టెంబర్ 3, ( సీ కే న్యూస్)**జిల్లాలో ఎడతెరిప లేకుండా వర్షాలు కురుస్తున్నందున ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వచ్చే వరద నీటి ఇన్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం లోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లోకి చేరుతున్న వరదనీటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువన ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి, కడెం ప్రాజెక్టుల నుండి వరద నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీటి చేరిక పెరుగుతుందని, ఈ నేపథ్యంలో జిల్లాలో కురిసిన వర్షాలతో వాగులు, చెరువుల నుండి సైతం వరద నీరు ప్రాజెక్టులోకి రావడంతో ఇన్ ఫ్లో అధికంగా ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రాజెక్టు నుండి నీటి అవుట్ ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిచే జారీ చేయనైనది

## ప్రమాదంలో ఉన్న రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు మూడు.** యాదాద్రి భువనగిరి జిల్లా.

ఈనెల 6 7 తేదీలలో మధ్యప్రదేశ్ లోని ఇండోర్లో జరిగే "నేషనల్ వర్క్ షాప్" ను జయప్రదం చేయాలి.

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి

ప్రమాదంలో ఉన్న రాజ్యాంగాన్ని రక్షించుకోవాలనీ,

రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలకు ఆదేశిక సూత్రాల పై జరిగే దాడులను అరికట్టాలని ఈనెల 6,7 తేదీలలో మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగే నేషనల్ వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు)రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి పత్రికా ప్రకటనలో కోరారు. ఇటీవల కాలంలో రాజ్యాంగంపై అనేక దాడులు జరుగుతున్నాయని న్యాయవ్యవస్థ పై నమ్మకం పోయే విధంగా న్యాయమూర్తులపై అవినీతి కేసులు, బెంచ్ నుండి రాజ్యాంగాన్ని వరకు బెదిరింపులకు గురి అవుతున్నాయని, వీటిని అరికట్టేందుకు నేషనల్ సదస్సులో చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యనిర్వాహకుల ఆధిపత్యం లేకుండా అన్ని సంస్థల భాగస్వామ్యంతో స్వయం ప్రతిపత్తి కలిగిన న్యాయవ్యవస్థ అవసరమని, కొలీజియాన్ని పారదర్శకంగా అభివృద్ధి చేయాలని, న్యాయ వ్యవస్థపై జరుగుతున్న దాడులు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు ఈ సదస్సులో ఐలు ఆల్ ఇండియా అధ్యక్షులు బికాస్ రంజాన్ బట్టాచార్య, ప్రొఫెసర్ మోహన్ గోపాల్, బాదల్ సరోజ్, పివి సురేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నార రని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదువ సోమయ్య, అధ్యక్షులు బొల్లేపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండి నిహాల్, సహాయ కార్యదర్శులు సీసా శ్రీనివాస్, సూదగాని శ్రీహరి, చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్, తదితరులు పాల్గొన్నారు

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత, యువ నాయకుడు శ్రీకాంత్

**సెప్టెంబర్ 03 (సీ కే న్యూస్) చేగుంట**:నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ చేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామానికి చెందిన చిన్నబాల్ పోచయ్య మరణించిన విషయం తెలుసుకున్న,సంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 50 కేజీ ల బియ్యం అందజేశారు, ఈ కార్యక్రమంలో చిన్నబాల్ శ్రీను,చిన్నబాల్, ఎల్లం,యం రవి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.




## యూరియా, ఎరువులు పంట సాగుకు అనుగుణంగా పంపిణీ చేయాలి



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**సెప్టెంబర్ 3, ( సీ కే న్యూస్)**జిల్లాలో కొనసాగుతున్న వ్యవసాయ సాగుకు అనుగుణంగా సకాలంలో యూరియా, ఎరువులు కార్యచరణ ప్రకారం పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భుక్యా ఛాత్రు తో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో యూరియా, ఎరువుల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా, ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వ్యవసాయ సాగుకు అనుగుణంగా సకాలంలో కార్యచరణ ప్రకారం రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ఫర్టిలైజర్ దుకాణాలలో యూరియా, ఎరువుల నిల్వలు పరిశీలించి దుకాణ యజమానులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ - పాస్ మిషన్లలో నమోదు చేయబడిన వివరాలు, సంబంధిత ఫర్టిలైజర్ దుకాణాలలో నిల్వ ఉన్న ఎరువుల వివరాలలో ఎలాంటి విభేదాలు ఉండకూడదని తెలిపారు. యూరియా పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఫర్టిలైజర్ దుకాణాల నుండి అధిక మొత్తంలో కొనుగోలు చేసే వారి వివరాలు పరిశీలించాలని, కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదు జారీ చేసి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని, ఫర్టిలైజర్ దుకాణంలో ధరల వివరాలు, నిల్వ ఉన్న ఎరువుల వివరాలు ప్రదర్శించాలని తెలిపారు. పంట సాగు చేస్తున్న రైతులు, సాగు చేయని రైతుల వివరాలు సేకరించి నివేదిక అందించాలని తెలిపారు. కాలానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటల వివరాలు, సాగు మెలకువలను రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పంట సాగు విస్తీర్ణం, యూరియా, ఎరువుల పంపిణీ, పంట సాగు చేసే రైతుల వివరాలు తదితర అన్ని అంశాలు అనుసంధానమై ఉంటాయని, నివేదిక స్పష్టంగా ఉన్నట్లయితే వరి ధాన్యం, పత్తి, ఇతర పంటల దిగుబడి, కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిచే జారీ చేయనైనది

## దిశ జర్నలిస్ట్ కుటుంబాని పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే



**సెప్టెంబర్ 03 (సీ కే న్యూస్)**చేగుంట మండల్ పట్టణానికి చెందిన, దిశ జర్నలిస్ట్ ప్రకాష్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగడపా సానుభూతి తెలియజేసిన దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఈనాడు రిపోర్టర్ ను పరామర్శించిన, తాజా మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 3** వలిగొండ మండల ఈనాడు రిపోర్టర్ మైసయ్యకు ఇటీవల గుండె సంబంధిత శస్త్రచికిత్స అయినందున బుధవారం ఆయన నివాసానికి వచ్చి పరామర్శించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ సూరకంటి వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు పడమటి మమత, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, వలిగొండ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ అఫ్రోజ్, బలుగురి నరేష్, మన్యం ప్రకాష్ రెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, పోలేపాక సత్యనారాయణ, కృష్ణ, కాశమల్ల శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఫోటో గ్రాఫర్ల ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన, ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి




**సెప్టెంబర్ 03 (సీ కే న్యూస్) చేగుంట** : చేగుంట మండల కేంద్రంలో చేగుంట ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేగుంట మండల్ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఫోటోగ్రాఫర్ల పండుగ ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించారు, సెప్టెంబర్ 19 20 21 తేదీలలో జరిగే ఫోటో ఎక్స్పోను ప్రతి ఫోటోగ్రాఫర్ వినియోగించుకొని నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాల్సిందిగా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షుడు నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆరుట్లపోచయ్య, కోశాధికారి యశ్వంత్, ఇతర సభ్యులు పాల్గొనడం జరిగింది.

# పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం





● పేదోళ్ల గుండెల్లో ఇందిరమ్మ స్థానం సంపాదించుకున్నారు

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చంద్రుగొండ ప్రతినిధి,( సాయి కౌశిక్), సెప్టెంబర్ 03,
చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, మెహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వేంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగామయి తదితరులు ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి ముందుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బచ్చల నరసమ్మ, రమణల గృహాలను ప్రారంభించి వారితో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం సభలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్వంత గృహం కల్పించేందుకు ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 2 లక్షల 5 వేల 297 ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతోందని వివరించారు.ఇప్పటికే 1 లక్ష 5 వేల లబ్ధిదారుల ఖాతాలలో నేరుగా ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయాన్ని జమ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు మొత్తం రూ. 5 లక్షలు నాలుగు విడతల్లో మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.గతంలో వైఎస్ఆర్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహాలు మంజూరైన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ తర్వాత పది సంవత్సరాల పాటు ఆగిపోయిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం సన్నబియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని ముఖ్యమంత్రి తెలిపారు.
నూతన గృహప్రవేశాల సందర్భంగా గ్రామంలో అడుగుపెట్టగానే చిరు జల్లులు కురవడం దేవుని ఆశీర్వాదాలుగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. బెండలపాడు గ్రామానికి మొత్తం 312 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దామచర్ల బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చైతన్యానికి మారుపేరు ఇది ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సమావేశం కాదు..పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న సభ .ఆనాడు పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఇందిరాగాంధీ రోటీ, కప్డా ఔర్ మకాన్ నినాదం తీసుకున్నారు
వైఎస్ హయాంలో పేదోడి సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారు
పదేళ్లలో 25 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిది హనుమాండ్ల గుడి లేని గూడెం, గ్రామం ఉందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవు ఎన్నికల సమయంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చాం ఇందిరమ్మ రాజ్యంలో ఆ హామీని నెరవేరుస్తున్నాం పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని గృహ నిర్మాణ శాఖ బాధ్యత పొంగులేటి శ్రీనన్నకు ఇచ్చాం సరిగ్గా పని చేసే మంత్రి ఉండాలని ఆయనకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలు అప్పగించాం నా అంచనా తప్పలేదు.ఆయన శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు ధరణిని బొందపెట్టి భూభారతిని తెచ్చినా పేదోడి సొంతింటి కలను నిజం చేసినా సమర్థవంతంగా చేశారు పేదోడి సొంతింటి కలను నిజం చేయడంకంటే సంతోషం మాకు ఇంకేం ఉంటుంది పేదరికం మాకు ఎక్స్ కర్షన్ కాదు.. అది మా జీవన విధానం పేదరికాన్ని పారద్రోలడమే మా ప్రభుత్వ లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం పేదోళ్ల గుండెల్లో ఇందిరమ్మ స్థానం సంపాదించుకున్నారు
రేషన్ కార్డులు ఇచ్చాం.. రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం లక్ష కోట్లు దోచుకున్నాయన కుటుంబ సభ్యులు ఒకరికొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు బావ, బామ్మర్ది, అన్న చెల్లి ఇంటిల్లిపాది ఎవరికి వారు కత్తులు బల్లాలు తీసుకుని వీపులో పొడుచుకుంటున్నారు
ఎంత సంపాదిస్తే ఏం లాభం.. దోపిడీకి సొమ్ము వాళ్ల కుటుంబంలో చిచ్చు పెట్టింది ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు.. వాళ్లు వాళ్లు కొట్టుకుని మన పేర్లు తీసుకున్నరు మేమేదో వాళ్ల వెనక, వీళ్ల వెనక ఉన్నామని అంటున్నారు
2023 లోనే ఆ కాల నాగును కట్టెతో కొట్టి చంపేశా..ఇప్పుడు ఆ చచ్చిన పామును చంపాల్సిన అవసరం నాకుందా? బీఆరెస్ అనే కాలకూట విషం ఉన్న కాలనాగును ప్రజలు డిసెంబర్ 3, 2023 న బండరాయితో మోది బొంద పెట్టారు.మీ పంపకాల్లో పంచాయతీ వస్తే కుటుంబ పెద్ద దగ్గరకు వెళ్లండి తెగకపోతే కులపెద్ద దగ్గరికి పోండి అక్కడ కూడా తెగకపోతే మంత్రగాడి దగ్గరకు పోండి అంతే తప్ప మీ కుటుంబ పంచాయతీలో మమ్మల్ని లాగకండి
మాకు రేషన్ కార్డులు ఇచ్చే పని ఉంది.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే పని ఉంది.. సన్న బియ్యం ఇచ్చే పని ఉంది. మన తలరాతను మార్చేది విద్య ఒక్కటే.. విద్య మాత్రమే మన జీవితాలను బాగుచేస్తుంది 20 వేల కోట్లు పాఠశాలల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నాం
100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం
ప్రతీ నియోజకవర్గంలో ఒక ఏటీసీ ఏర్పాటు చేసే బాధ్యత నాది చదువుకోండి.. చదువుకు ఏం కావాలో నన్ను అడగండి ఎవరో సాయం చేయాలని ఎదురుచూసే స్థాయి నుంచి ఒకరికి సహాయం చేసే స్థాయికి ఎదగాలి ఆ స్థాయికి ఎదగాలంటే చదువుకోవాలి కీలక శాఖలన్నీ ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయి ఖమ్మం జిల్లా ప్రాధాన్యత ఎప్పుడూ తగ్గదు పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది.. పేదోడి సొంతింటి కలను నిజం చేస్తుంది అని అన్నారు
ఈ కార్యక్రమంలో హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాహుల్, ట్రైనింగ్ కలెక్టర్ సౌరభ్ శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి లబ్ధిదారులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## వెంకటేష్ నగర్ కాలనీలో గణేష్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 3.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో శ్రీ గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా వేముల సహదేవు అండాలు జ్ఞాపకార్థం వెంకటేశం కల్పన చరిత అద్వైత మరియు కోతి రవీందర్ రెడ్డి అశ్విత రెడ్డి అయాన్స్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని గణేష్ మహరాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు.
ఈ కార్యక్రమంలో మండల నాయకులు బత్తిని పాండు వెంకటేశ్వర్ నగర్ కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి మరియు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జోలికొస్తే సీఎం రేవంత్ రెడ్డి కబర్ధార్....

- చంద్రబాబు మెప్పు కోసమే కాళేశ్వరం పై కుట్ర.. దిలీప్ రెడ్డి
- తెలంగాణ వర ప్రదాయిని కాళేశ్వరం-వనం రాములు
- తెలంగాణ పచ్చ బడింది అంటే దానికి కారణం కాళేశ్వరం అది తెచ్చిన %ఖజ=% ది కరుణ శ్రీ
- గోదావరి జలాలు ఆంధ్రా కి తీసుకెళ్లే కుట్ర జరుగుతుంది-కర్రె స్వామి
- KCR జోలికొస్తే తెలంగాణ అగ్ని గుండమే





పెబ్బేరు మున్సిపాలిటీ సెప్టెంబర్ /3 (సి కె న్యూస్ )పెబ్బేరు మున్సిపాలిటీ పరిధలోని సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా లో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మాజీ వ్యవసాయ శాఖ మాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పట్టణ పార్టీ దిలీప్ రెడ్డి, వనం రాములు ఆధ్వర్యంలో కాళేశ్వరంప్రాజెక్టుపై విచారణను సిబిఐ కి అప్పగించినందుకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.
%దీ=యా% ముఖ్య నాయకులు మాట్లాడుతూ రేవంత్ అసమర్ధ పాలనలో చంద్రబాబు మెప్పు కోసం కాళేశ్వరం ప్రాజెక్టు పైన కుట్రలు చేసి, మొత్తం గోదావరి జలాలను ఆంధ్రకి తీసుకెళ్లే కుట్ర జరుగుతుందని,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని బద్నాం చేయాలనే కాంగ్రెస్ కుట్రలు పన్నుతుందని ఆరోపించారు.బిడ్డ రేవంత్ రాష్ట్రాలు వీడిపోయి అన్నదమ్ముల్లా ఒలే కలిసున్నాం. కానీ నీకు ఆంధ్ర మీద ప్రేమ ఉంటే నీ స్వంతంగా ఏమన్నా చేసుకో, కానీ రాష్ట్ర ప్రజలకు సంబంధించిన కాళేశ్వరాన్ని, గోదారి జలాల నీటిని ఇస్తాను అంటే కబద్దర్ రేవంత్ రెడ్డి అని హెచ్చరించారు. అలాగేలి
కె.సి.ఆర్ జోలికొస్తే తెలంగాణ అగ్నిగుండమే.తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరంపై కాంగ్రెస్ విషప్రచారం చేస్తుందని మండిపడ్డారు.
లి50 ఏండ్లు పాలించిన మీ కాంగ్రెస్ ప్రభుత్వం లో వలసలు కనీళ్లు తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు. అసలు మీ బాధ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినందుకా? తెలంగాణ ప్రజల కు నీళ్లు ఇచ్చినందుక చెప్పాలని డిమాండ్ చేసారు.అలాగే %ఖజ=% అనే మహా వ్యక్తే లేకపోతే నువ్వు %జవీ% అయ్యేటోడివా! ఆలోచించుకో రేవంత్ రెడ్డి. మీ 50 ఏళ్ల పాలనలో భూములన్నీ పడావ్ పడ్డాయి. అవసరానికి పొలాలు అమ్ముదామంటే కొనే నాధుడే లేకపాయే. అదే సాధించుకున్న రాష్ట్రంలో వలసలు వెనక్కి తిరిగాయి. పొలం వాల్యూ లక్షల్లోకి వెళ్లింది. దీనంతటికి కారణం భూములు పాచపడ్డందుకు కాదంటావా?నీకోటి అర్థం అవడం లేదు. అధికారం ఉందని అడ్డగోలుగా వ్యవహరిస్తే, వడ్డీ తో సహా తిరిగిస్తాం గుర్తుపెట్టుకో అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.తెలంగాణ సాధించిన కె.సి.ఆర్ గారు కృష్ణా నదిపై పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మించి 12లక్షల ఎకరాలకు సాగు నీరు అదేవిధంగా గోదావరి నదిపై రికార్డ్ స్థాయిలో 3ఏండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి 70లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చి తెలంగాణను సస్యశామలం చేశారని అటువంటి మహానాయకునిపై 94వేల 300కోట్లు ఖర్చు చేస్తే లక్ష కోట్లు దోచుకున్నారని కమిషన్ వేసి రేవంత్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు.
కేంద్ర జలవనరుల ఇంజనీర్స్ కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించి కె.సి.ఆర్ అద్భుతం సృష్టించారని కితాబు ఇచ్చిన విషయాని రేవంత్ మరవొద్దని హితవు పలికారు.అన్ని శాఖల అనుమతులు తీసుకొని ప్రాజెక్ట్ పూర్తి చేసిన కె.సి.ఆర్సమర్ధతను తట్టుకోలేక ఆరోపణలు చేస్తున్నారని తన గురువు చంద్రబాబు మెప్పు కోసమే కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేండ్లు అవుతున్నా 10శాతం మిగిలిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయకుండా తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడం కోసం కె.సి.ఆర్ పై కుట్ర కమిషన్ వేసి దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. ఘోష్ కమీషన్ ఇచ్చిన నివేదిక ఒక బోగస్ అని, అసెంబ్లీ లో నాకు సమయం సరిపోదు, నాకు సమయం ఇస్తే కాళేశ్వరం ప్రాజెక్టు గురించి వివరంగా చెప్తాను అని మొరపెట్టుకుంటే, సంకలో సడే మియ్యలాగా సంబంధం లేని మంత్రులు లేసి మాట్లాడి, అసెంబ్లీ టైగర్ హరీష్ రావుకు మైకు రాకుండా చేస్తారా! మీ దుశ్చర్యలు మానుకోవాల్ని పలువు కోరారు. కార్యక్రమం లో %దీ=యా% ముఖ్య నాయకులు సత్య రెడ్డి వడ్డే ఈశ్వర్ పెద్దింటి వెంకటేష్ విశ్వరూపం రాజశేఖర్ మాజీ చైర్మెన్ కరుణశ్రీసాయినాథ్ వైస్ ఛైర్మెన్ కర్రె స్వామి మాజీ కౌన్సిలర్లు పార్వతి ఎల్ల రెడ్డి ఎల్లయ్య %దీ=యా% ముఖ్య నాయకులు హరిశంకర్ నాయుడు మజీద్ మధు సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ సహదేవుడు శాంతన్న శీను యాదగిరి గౌడ్ సురేష్ బాలస్వామి వేణురెడ్డి సాయి రెడ్డి రాంచంద్ర రెడ్డి రవి వీరస్వామి మొగులన్న పరమేష్ లాలు అంజి యాదగిరి ఎల్లారెడ్డి జ్యోతి భారతి మన్యం గోవిందు నాయుడు బస్వరాజ్ గౌడ్ సిద్దు వెంకటేష్ వసంత్ బిసన్న బాలకృష్ణ నరేందర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరానికి స్పందన -యాఫి అధ్యక్షుడు కృష్ణ యాదవ్



పెబ్బేరు సెప్టెంబర్03 (సి కే న్యూస్)వైద్య శిబిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని లియాఫి ఆధ్వర్యంలో వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ లో బుదవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించడం సంతోషకరమని లియాఫి అధ్యక్షుడు కృష్ణ యాదవ్,ప్రదాన కార్యదర్శి రాజశేఖర్, అన్నారు.యశోద హాస్పిటల్,శ్రీ నేత్రాలయ ఐ హాస్పిటల్ సంతోష్ నగర్ సంస్థ వారు వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారని తెలిపారు.ఈ సందర్భంగా లియాఫి అధ్యక్షుడు కృష్ణ యాదవ్,ప్రదాన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ...వైద్య శిబిరం ద్వారా ప్రజల్లో ఆసుపత్రుల పట్ల స్పష్టమైన అవగాహన వస్తుందని చికిత్స పట్ల శ్రద్ధ పెరుగుతుందన్నారు.కార్యక్రమంలో లియాఫి కోశాధికారి ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు ఇందిరా మన్యం,డివిజన్ నాయకులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి,కృష్ణయ్య, శ్యాం సుందర్ గౌడ్,సత్యనారాయణ గౌడ్,జోనల్ నాయకులు నరేందర్ రెడ్డి,తిరుపతయ్య,ఎల్ఐసి బ్రాంచ్ అధికారులు బద్రి,బీసన్న,రామకృష్ణ, డెవలప్ మెంట్ అఫీసర్లు
శ్రీనివాసులు,రాందాసు,శ్యాంబాబు,మధుసూదన్,గోవిందు నాయక్,మరియు లియాఫి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ గణేష్ మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం.





సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 3.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో శ్రీ గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా వేముల సహదేవు అండాలు జ్ఞాపకార్థం వెంకటేశం కల్పన చరిత అద్వైత మరియు కోతి రవీందర్ రెడ్డి అశ్విత రెడ్డి అయాన్స్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని గణేష్ మహరాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు.
ఈ కార్యక్రమంలో మండల నాయకులు బత్తిని పాండు వెంకటేశ్వర్ నగర్ కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి మరియు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం ఏర్పాటు చేయాలి

**తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్**



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించి, నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు.
బుధవారం రోజున ఎస్వి కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ
వివిధ ప్రాంతాల నుండి జిల్లా కేంద్రంలో వార్త సేకరణలో భాగంగా పనిచేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని, కనీస మౌలిక వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పలు రాజకీయ పార్టీలతో పాటు విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, ప్రజా సంఘాలు, ఉద్యోగ, నిరుద్యోగ సంఘాలు మహిళ సంఘాల నాయకులు నిర్వహించే ప్రెస్ వేదిక లేకపోవడంతో ప్రజా సమస్యలను నిర్భయంగా చెప్పడానికి ప్రెస్ క్లబ్ ఎంతో అవసరమని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి ప్రభుత్వం జిల్లా కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ భవనానికి శ్రీకారం చుట్టాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిని మత్యాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సిరియల్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్, బూడిద బలరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బొజ్జ గణపయ ఉత్సవాలలో, అన్నదానం దాత మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్





**సెప్టెంబర్ 03 (సీ కే న్యూస్) చేగుంట** : చేగుంట మండల్ కేంద్రంలో ఆరెకటికే సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేగుంట మండల్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చేగుంట మాజీ సర్పంచ్, మంచి కట్ల శ్రీనివాస్ అన్నదానం, కొరకు తన వంతు సహాయం అందించారు తను మాట్లాడుతూ భగవంతుడు నాకు ఇచ్చిన దాంట్లో సహాయంగా ఖర్చు చేయడం నాకు చాలా సంతోషకరం ఈ సంవత్సరం అంతా చేగుంట మండల్ ప్రజల పైన చేగుంట పట్టణ ప్రజల పైన విగ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంచాలని ఆ దేవుని కోరుకుంటున్నాను ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలు సంతోషంగా జరుపుకోవాలని వారు కోరారు, చేగుంట మండల్ అరెకటిక అధ్యక్షులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన దాత మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ కి శాలువాతో సన్మానించారు, మరియు సహకరించిన దాతలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో చేగుంట మాజీ సర్పంచ్ శ్రీనివాస్, తో పాటు ఆరెకటికి సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు హరిలాల్, కోశాధికారి హిర లాల్, కార్యదర్శిగోపి కృష్ణ, సంఘ సభ్యులు కోయల్ కర్ రాజేష్ సురేష్ కన్యలాల్, రమేష్, మనీ, చింటూ, లోకేష్, శంకర్,శ్రీకాంత్,విగ్నేష్ పెంటోజి, ప్రభాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆది జాంబవ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం





**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) సెప్టెంబర్ 3:**చౌటుప్పల్ మండలం ధర్మాజీ గూడెం గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమాన్ని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల చేత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆది జాంబవ యువజన సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న సమారాధన లో పాల్గున్న ఎమ్మెల్యే, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్....

**సికె న్యూస్ ప్రతినిధి** చోడవరం మండలం రాయపురాజు పేట గ్రామము లో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా నాగ గంగాధర్ ఇంటి వద్ద వున్నా వినాయకుని కి అన్నసమారాధన ఎర్పాటు చేసారు ముఖ్య అతిధి గా ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు పాల్గున్నారు, గంగాధర్ దగ్గరుండి అన్ని తనే చూసుకోవటం ఏటా వస్తున్నా ఆనవాయితి ఈ సంత్సరం కూడా గంగాధర్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన ఏర్పాటు చేసారు భక్తులు ఉదయం నుంచి స్వామి వారిని దర్శించుకొని ప్రసాదం స్వీకరించారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ రామునాయుడు గ్రామ పెద్దలు, గ్రామ యువత పాల్గున్నారు...





# వినాయక నిమజ్జనం ఘాటు వద్ద ఐ టి సి సేవలు ప్రశంసనీయం

- రోటి క్లబ్ ఇన్ భద్ర ప్రెసిడెంట్ కొనిశెట్టి రాంబాబు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 03,**రోటరీ క్లబ్ ఇన్ భద్ర,ఐటీసీ ఆధ్వర్యంలో భద్రాచలం గోదావరి నిమజ్జన ఘాటును భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవిన్యూ అధికారులు పంచాయతీ పోలీస్ శాఖ మరియు వైద్య అధికారులు వాటర్ బోర్డు తగు చర్యలు చేపట్టారు. దీంతో పాటు ఇన్ భద్ర రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు, ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ ఆర్థిక సహకారంతో గణేష్ నిమజ్జనంలో సేవలాందిస్తున్న సిబ్బంది, అధికారుల కి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 వరకు టీ,కాఫీలు, బిస్కెట్లు, వాటర్ బాటిల్స్ ఉచితంగా పంపిణీ చేసే స్టాల్ ని రోటరీ ఇన్ భద్ర ప్రెసిడెంట్ కొనిశెట్టి రాంబాబు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రోటరీ ఇన్ భద్ర, ఐటీసీ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వినాయకుని నిమజ్జనంకే కాకుండా శ్రీరామ నవమి, ముక్కోటికి ఇన్ భద్రా తరఫున మాకు తోచిన సహాయం చేస్తూనే ఉన్నామని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఇక్కడ ఒక నాలుగు క్రేన్లు ఇన్ భద్రా తరుపున అందించమని అదేవిధంగా ఉచితంగా బిస్కెట్లు,పాలు,వాటర్ బాటిల్, టీ,కాఫీ ప్రముఖ ఐటిసి కాంట్రాక్టర్ పాకాల దుర్గా ప్రసాద్ ఏర్పాటు చేసారని అన్నారు ఈ సందర్భంగా పాకాల దుర్గాప్రసాద్ కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పవిత్ర గోదావరి నదిలో గణనాథులను నిమజ్జనం చేసేందుకు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తులకు సేవలు అందించే బాధ్యత ఈ ప్రాంత ప్రజలపై ఉంటుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఇన్ భద్ర సెక్రటరీ చాంద్ భాష, ఐటీసీ మేనేజర్ చెంగల్ రావు, చంద్రశేఖర్, ఏగి మురళీకృష్ణ విశ్వనాథం,భద్రాచలం రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు షేక్ అజీమ్, మాధవరెడ్డి,సోమశేఖర్, మహేష్ రెడ్డి, ప్రసాద్,సుధాకర్ రెడ్డి, కే వెంకటేశ్వర రావు, మూర్తి, భద్రాచలం తహసీల్దార్, పంచాయతీ ఈవో తదితరులు పాల్గొన్నారు



# రాజకీయలు చేయడానికి ఇది తప్ప వేరే మార్గమేలేదా?"

- "తెలంగాణ రాష్ట్రములో అమయాకమైన గిరిజన ప్రజల జీవితాలతో ఆడుకోవాలని చూస్తున్నారా?
- అన్నదమ్ముల మధ్య చిచ్చు పెడితే ఖబడ్దార్
- లంబాడా హక్కుల ఐక్యవేదిక నుండి లైవ్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ డా. పీటర్ నాయక్ లకావత్



**సి కె న్యూస్ ప్రతినిధి:** అన్నదమ్ముళ్ల ప్రశాంతంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య తెలంగాణ రాష్ట్రంలో చిచ్చుపెట్టేది ఎవరు? అని తెలంగాణ రాష్ట్ర లంబాడా హక్కుల ఐక్యవేదిక నుండి లైవ్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ డా. పీటర్ నాయక్ లకావత్ పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో డా పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి అని లైవ్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు తదితరులు ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడాన్ని తెలంగాణ గిరిజన సంఘం లైవ్ లంబాడా ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందని, ఇది రాజ్యాంగ ఉల్లంఘనేనని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డా పీటర్ నాయక్ లకావత్ తెలిపారు. తెగల మధ్య వైరుధ్యంపై కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ పార్టీ, ప్రభుత్వాల వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతంలో ఆనాడు నిజాం సర్కార్ పాలనలో నలిగిపోయిన లంబాడీలు గిరిజన జాబితాలో చేర్చాలని, 20 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటంతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.

ఆనాడు రాజ్యాంగబద్ధంగా 1976లో పార్లమెంట్ ఆమోదంతో రాష్ట్రపతి గెజిట్తో గిరిజన తెగలో లంబాడీలు, బంజారాలు, సుగాలీలు గిరిజనులుగా గుర్తించారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధంగా గుర్తించబడ్డ లంబాడీలను కావాలని, కొన్ని రాజకీయ పార్టీలు కొన్ని శక్తులు తెగల మధ్య వైరుధ్యం సృష్టించి రాజకీయాల లబ్ది పొందాలని, గత అనేక సంవత్సరాలు నుండి కుట్రలు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని అధికార పార్టీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, ఇంకొందరు లంబాడీలను తొలగించాలని పిటిషన్ వేయటం సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా వారు వేసిన పిటిషన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గిరిజన వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ఏజెన్సీ హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో అవకాశం కల్పిస్తుందని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు, గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయకుండా నేడు ఇలాంటి ప్రయత్నాలు చేసి, తెగల మధ్య వైరుధ్యం కల్పించి కాలయాపన చేయాలని ఏమైనా కుట్ర చేస్తుందా అనే అనుమానం కలిగించే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన తెగల ముందు ఉన్న కర్తవ్యం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు కల్పించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, ఉన్న హక్కులను ఐక్యంగా కాపాడుకోవడం కోసం ముందుకు సాగాలని, గిరిజన తండాలు, గుడాలల్లో నిరుద్యోగ సమస్య, పోడు భూముల సమస్య, ఐటీడీఏ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన గిరిజన సబ్ ప్లాన్ నిధులు సాధించడం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అన్ని తెగలు సమన్వయంతో వ్యవహరించాలన్నారు

# ఈ నెల 5వ తేదీన గ్రామపాలన అధికారులకు నియామక పత్రాల జారీ .. సిసిఎల్ఏ లోకేష్ కుమార్

- గ్రామ పాలనాధికారుల నియామక పత్రాల అందజేత ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ
- సీసీఎల్ఏ లోకేష్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-03:**సెప్టెంబర్ 5వ తారీఖున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ లో జీపీఓలకు అందించే నియామక ఉత్తర్వు పత్రాల పంపిణీ పై చేయవలసిన ఏర్పాట్ల పై రెవెన్యూ సీసీఎల్ఏ కార్యదర్శి లోకేష్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. గ్రామపాలనాధికారి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వు పత్రాలు అందించనున్నట్లు సిసిఎల్ఏ అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా అభ్యర్థుల హాజరుకు ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైదరాబాద్ మాదాపూర్లోని హెచ్ఐసీసీ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 307మందిని హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకుంటారన్నారు. 6 ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి కార్యక్రమానికి తీసుకెళ్ళేందుకు భోజనం, వసతులు సమకూర్చినట్లు వివరించారు. 307 మంది గ్రామ పాలానాధికారులకు వారి సొంత మండలంలో కాకుండా ఇతర మండలాలలో నియమించేందుకు గురువారం జిల్లా కలెక్టరేట్ లో కౌన్సిలింగ్ ద్వారా ఎంపికైన క్లస్టర్లకు ఉత్తర్వులు ఇస్తామని కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్ లో జరిగే కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష లో డీఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## గ్లోబల్,రెయిన్ బో స్కూల్స్ ప్రిన్సిపాళ్లకు గురుబ్రహ్మ అవార్డు ప్రదానం

- అందజేసిన ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్
- ముఖ్య అతిథిగా హాజరైన ఐఏఎస్ డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్



**సి కె న్యూస్ ప్రతినిధి:** కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్,రెయిన్ బో స్కూళ్లకు అవార్డులు వరించాయి. ఉత్తమ బోధన, పాఠశాల నిర్వహణకు గాను శ్రీనివాస్ రామనుజన్ ఫౌండేషన్ స్థాపించి ఇరవై రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అదేవిధంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకోని అవార్డులు అందజేశారు. అద్భుతమైన నాయకత్వ చతురత,విద్యా రంగంలో అత్యుత్తమ కృషికి గాను ఎస్ఆర్ఎఫ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 ప్రతిభావంతులైన వ్యక్తిత్వ అవార్డులను అందించింది. బుధవారం హైదరాబాద్ లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో లోక్ సత్తా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ అవార్డులను గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీరంగం జాహ్నవి, రెయిన్ బో స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇంతియాజ్ అహ్మద్ లకు అందజేశారు. విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందించారు. ఈ సందర్భంగా జాహ్నవి,మహమ్మద్ ఇంతియాజ్ అహ్మద్ లను సూల్స్ కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ , పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## హైవేపై దారిదోపిడి ముఠా..హల్ చల్..!

బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఎస్ ఐ కూచిపూడి జగదీష్..

**సీ కె న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు,తిరుమలాయపాలెం:**

బుధవారం ఖమ్మం-వరంగల్ హైవేపై రాత్రి దారిదోపిడి ముఠా చెలరేగిపోయారు.ఎస్ ఐ కూచిపూడి జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం..రాజమండ్రి నుంచి గుజరాత్ వైపు బయల్దేరిన లారీని టార్గెట్ చేసిన దుండగులు, బజాజ్ డీజిల్ ఆటోతో పాటు,ద్విచక్ర వాహనంపై వెంబడించి పాతర్లపాడు స్టేజీ సమీపంలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్లు ప్రక్కన ఉన్న ధాబా నిర్వాహకుడు రుస్తుమ్ ఖాన్ పై దాడి చేసి చంపుతామణి బెదిరించి 10వేల రూపాయలు ఫోన్ పే ద్వారా ట్రాన్స్ఫర్ చేయించుకున్నారు. అనంతరం ప్రక్కనే ఉన్న లారీ డ్రైవర్ దిలీప్ ముచ్చర్ పై దాడి చేసి 8వేల రూపాయలు లాక్కొని వెళ్లారని తెలిపారు.ధాబా నిర్వాహకుడు రుస్తుమ్ ఖాన్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ కూచిపూడి జగదీష్ ఓ ప్రకటనలో తెలిపారు.

# పేదల కలలకు గృహాల శుభారంభం

- బెండలపాడు గిరిజన గ్రామంలో చారిత్రక ఘట్టం
- పల్లె వీధుల్లో పండుగ వాతావరణం
- గృహలక్ష్ముల కన్నీళ్లలో ఆనంద ప్రతిబింబం



**సికె న్యూస్ ప్రతినిధి చంద్రుగొండ** : బెండలపాడు గిరిజన గ్రామం బుధవారం చారిత్రక ఘట్టానికి వేదికైంది. పల్లె వీధుల్లో మంగళవాయుల స్వరాలు మార్మోగాయి. గృహలక్ష్ముల కన్నీళ్లలో చిరునవ్వులు మెరిశాయి. పిల్లల చేతుల్లో పూలదండలు ఊగిపోతూ, గడచిన దశాబ్దాలుగా ఎదురుచూసిన కలలు నేడు సాకారం అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తలుపులు తెరిచి పేదల గృహప్రవేశం చేయించడంతో బెండలపాడు పల్లె అంతా పండుగ వాతావరణంలో తేలిపోయింది. ఒక గుడిసె నుంచి గౌరవ గడప దాకా సాగిన ఈ ప్రయాణం పేదవాడి ఆత్మగౌరవానికి కొత్త రూపం ఇచ్చింది.

**"పేదల ఆనందమే నిజమైన గెలుపు" – పొంగులేటి**

ఈ గృహప్రవేశాల వేడుకను పర్యవేక్షించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ%ొ% "ఇది కేవలం గృహప్రవేశం కాదు. ఇది పేదవాడి గెలుపు. కులం, మతం, రాజకీయాలు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం" అని అన్నారు.

"గత బీఆర్ఎస్ ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి పేదల కలలకు దెబ్బతీసింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆ శాఖను బలోపేతం చేసి లక్షలాది పేదలకు సొంతింటి కలను నిజం చేస్తున్నాం" అని తెలిపారు.

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాటకు ఈ ఇళ్లే సాక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. "ఒక పేదవాడికి ఆత్మగౌరవం, భరోసా, భద్రత ఇవ్వడమే మా ధ్యేయం. పది సంవత్సరాలు పాలించిన వారు ఇళ్లు ఇవ్వలేకపోయారు. కానీ మనం ఇచ్చిన మాట నిలబెట్టి ఇళ్లు కట్టిస్తున్నాం. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 23 లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత సాధించింది. ఇదే మా చరిత్ర. ఇక ముందూ పేదలకు మరింత పెద్ద స్థాయిలో గృహాలు అందజేస్తాం" అని స్పష్టం చేశారు.

"నల్గొండలో 90 ఏళ్ల వృద్ధురాలికి ఇల్లు ఇస్తానని కేసీఆర్ ఇచ్చిన మాట నిలబడలేదు. అదే ఊరికి మన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలపై 119 ఇళ్లు ఇచ్చాం. ఆ వృద్ధురాలికీ సొంతింటి గడప దాటే అదృష్టం కలిగింది. తన సొంత ఊరైన చింతమడకకే ఇల్లు ఇవ్వని మాజీ ముఖ్యమంత్రి ఉన్నాడు. కానీ మన ప్రభుత్వం అక్కడ కూడా పేదలకు ఇళ్లు కట్టించింది" అని వ్యాఖ్యానించారు.

# ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులకు స్థలసేకరణ వేగవంతం చేయండి..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కాజీపేట విజయవాడ మూడవ లైన్ కు జిల్లాలో స్థల సేకరణ పూర్తి చేయాలి
- కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ వివిధ అభివృద్ధి కార్యకమాల పురోగతి పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-03:** కాజీపేట – విజయవాడ రైల్వే మూడవ లైన్ ప్రాజెక్ట్ చాలా ప్రాధాన్యత కలిగినదని, ఈ లైన్ ఏర్పాటుతో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, భవిష్యత్ రైల్వే ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిపాలన యంత్రాంగం అన్ని విధాల సహకరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతికి కావాలసిన స్థల సేకణ పై కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ మనోజ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్టారావు తో కలిసి జిల్లా కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కాజీపేట – విజయవాడ రైల్వే మూడవ లైన్ ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ తుది దశలో ఉందని తెలిపారు. ఈ భూ సేకరణ పూర్తి కావడమే ప్రాజెక్ట్ వేగవంతానికి కీలకమతుందని అన్నారు. ఈ మూడవ లైన్ పూర్తి అయితే రైళ్ల రాకపోకలు వేగవంతం అవుతాయని, ముఖ్యంగా హైదరాబాద్%–విజయవాడ–విశాఖపట్నం–చెన్నై మార్గాల్లో ట్రాఫిక్ తగ్గిపోతుందని వివరించారు. రైళ్ల ఆలస్యం తగ్గిపోవడంతో ప్రయాణికులకు, అలాగే పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు నాటికి పనులు పూర్తి చేసి, ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లాలని, భూ సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. ఈ సమీక్ష లో రెవెన్యూ, సర్వే విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదు... సీఎం రేవంత్ రెడ్డి









- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం
- పేదరికం నిర్మూలనకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం
- విద్య ద్వారానే పేదల జీవితాలు మారతాయి
- ఏటీసీ కేంద్రాలలో నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పన
- చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం

**సికె న్యూస్ ప్రతినిధి చంద్రుగొండ, సెప్టెంబర్-03:** హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డి లతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి కి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు.

బెండలపాడు గ్రామంలోని పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ను ఆవిష్కరించి లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు.

అనంతరం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ బీజం ఖమ్మం జిల్లాలో ఏర్పడిందని, ఉద్యోగాలు, నిధులు, నీళ్ళు మాకు కావాలని ఖమ్మం ప్రజలు రాష్ట్రానికి ఒక దిక్సూచి చూపించారని తెలిపారు. గూడెంలో పేద మహిళలు గత పది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆశగా ఎదురు చూశారని, గత పాలకులు వారి ఆశలను వమ్ము చేశారని అన్నారు.

పేదల ఆత్మగౌరవం నిలబెట్టాలని ఆనాడు డాక్టర్ వైయస్సార్ సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పథకం సాచురేషన్ పద్దతిలో అమలు చేశారని, 10 సంవత్సరాల కాలంలో 25 లక్షల ఇండ్లు పూర్తి చేశారని అన్నారు. పట్టణ ప్రాంతాలలో రాజీవ్ స్వగృహ పేరుతో ఇండ్లు అందించడం జరిగిందని అన్నారు.

ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని కష్టపడే తత్వం ఉన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి కు హౌజింగ్ శాఖ బాధ్యతలు అప్పగించానని అన్నారు.

రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ బాధ్యతలు కూడా వారికి అప్పగించామని అన్నారు. నేడు లక్షలాది రైతుల భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించడమే కాకుండా, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడంలో మంత్రి పొంగులేటి కీలక పాత్ర పోషించారని అన్నారు.

నిరుపేదల కళ్ళలో ఆనందం చూస్తే చాలా సంతృప్తి ఉందని, జూబ్లీహిల్స్ లో తన ఇంటి గృహప్రవేశం నాడు ఉన్న సంతోషం కంటే నేడు పేద ప్రజల గృహప్రవేశం చూస్తుంటే ఇంకా ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం తెలిపారు. రాష్ట్రమంతా అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తే, అశ్వారావుపేట లో మాత్రం 4500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

పేదరికం తమకు ఎక్సర్షన్ కాదని, జీవన విధానంలో ఒక భాగం అని, పేదరికం తరమాలని తాము కృషి చేస్తున్నామని అన్నారు. గత పాలకుల హయాంలో రేషన్ కార్డు జారీ లేదని, కనీసం కొత్త పేర్ల నమోదు కూడా చేయలేదని సీఎం విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అందించామని అన్నారు.

గతంలో పేదలకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తే నేడు తమ ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ పంచాయతీలలో తమను లాగవద్దని, పేదలకు రేషన్ కార్డుల పంచే కార్యక్రమంలో బిజీగా ఉన్నామని సీఎం తెలిపారు. 25 లక్షలకు పైగా రైతులకు 20 వేల 600 రూపాయలతో రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు.


గత 20 నెలల కాలంలో లక్షా 4 వేల కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. 50 లక్షల పైగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.

పేదల తలరాతను మార్చేందుకు విద్య చాలా కీలకమని, ప్రస్తుత సంవత్సరం విద్య రంగంపై 40 వేల కోట్ల వరకు ఖర్చు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు. 100 నియోజకవర్గాలలో 20 వేల కోట్లు పైగా ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసి నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు.

పేదలు చదువుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. యువత చదువు పై దృష్టి పెట్టాలని, మనం పది మందికి సహాయం చేసేటట్లు ఎదగాలని, దానికి విద్య చాలా అవసరమని అన్నారు. రాబోయే 10 రోజులలో నియోజక వర్గాల వారీగా ఎంపీలను, ఎమ్మెల్యేలను పిలిచి పరిష్కరించాల్సిన సమస్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను, ఇంచార్జి మంత్రివర్యులను ఆదేశించారు.జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ గత పాలకులు పేద ప్రజలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసాలకు గురి చేశారని విమర్శించారు. గతంలో వైఎస్సార్ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించారని తెలిపారు. ప్రస్తుతం అదే తరహాలో మన రేవంతన్న గూడు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని ఆయన తెలిపారు.ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ఎమ్మెల్యేలు, మంత్రులు పనిచేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో హామి ఇవ్వకపోయినా, గత పాలకులు అప్పు కుప్పలు చేసినప్పటికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమం అందాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల ఆత్మ గౌరవాన్ని కాపాడే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. మొదటి ఏడాది ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గిరిజన నియోజకవర్గాలలో అదనపు ఇండ్లు మంజూరు చేయాలని అశ్వరావుపేటకు 1000 ఇందిరమ్మ ఇండ్లను అధికంగా అందించామని, ఐటీడీఏ పరిధిలో 25 వేల ఇండ్లు, చెంచుల ఉప కులాల వారికి 13 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. 22 వేల 500 కోట్ల రూపాయలు మొదటి విడతలో ఖర్చు చేస్తూ పేదలకు ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. 2004 నుంచి 2014 మధ్య సమయంలో వైఎస్ఆర్ హయాంలో 23 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, అదే విధంగా ప్రస్తుతం కూడా అర్హులైన చివరి పేదవారి వరకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మొదటి సంవత్సరం 24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా, సన్న బియ్యం సరఫరా, 7 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 21 వేల కోట్ల రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రజా ప్రభుత్వం బేషజాలకు పోకుండా గత పాలకులు దత్తత తీసుకున్న వాసాలమర్రి, చింతమడక గ్రామాలకు కూడా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తుందని అన్నారు. ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, 55 లక్షల మంది పేద కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు వస్తుందని, 4 వేల కోట్ల సంవత్సరానికి ఖర్చు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 14 వేల కోట్లతో సన్న బియ్యం, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకం అమలు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ హయంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.

అశ్వారావు పేట ఎమ్మెల్యే ఆది నారాయణ మాట్లాడుతూ నేడు ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాయని అన్నారు. చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అశ్వరావు పేట నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో ముందు ఉందని అన్నారు. నేడు గృహ ప్రవేశం జరుపుకున్న లబ్ధిదారుల్లో ఆనందం కనపడింది అని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనేక పోరాటాలు చేసిన ముఖ్యమంత్రి పరిపాలన వచ్చిన తర్వాత సంయమనం కోల్పోకుండా ప్రజాస్వామ్య బద్దంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్జీ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పేదలకు సన్న బియ్యం సరఫరా, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక హామీలను నెరవేర్చడం జరిగిందని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకంపై దృష్టి పెట్టి సాగునీటి సరఫరా పెంచాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. గిరిజనులు, ఆదివాసీలు, నిరుపేదలు సాగు చేసుకుంటున్న అడవి భూములకు పట్టాలు అందించాలని అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రానికి బస్టాండ్ మంజూరు చేయాలని, భద్రాద్రి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతం, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా మాలోతు మాలోతు రాందాస్ నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ లు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రజలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## పవన్ చేసిన పని జగన్ కూడా చేస్తే ?

రాజకీయాల్లో నిరంతరం మార్పు అవసరం. ఎవరు ఏమిటి అన్నది కూడా ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ముఖ్యం. అన్నింటికీ మించి ఇది ప్రజలతో కూడుకున్న రంగం. ప్రజలతో నడిచే వారికే ఆదరణ ఉంటుంది. ఆ దిశగా పార్టీని నాయకులను ప్రజలకు చేరువ చేయడానికి అనుక్షణం కృషి చేయాల్సి ఉంటుంది. ఇక అధికారంలో ఉండే పార్టీలకు కొన్ని అడ్వాంటేజెస్, మరి కొన్ని డిస్ అడ్వాంటేజెస్ ఉంటాయి. విపక్షంలో ఉన్న పార్టీకి అయితే ఎక్కువ స్వేచ్ఛ ఉంటుంది అందువల్ల సరిగ్గా ఉపయోగించుకుంటే ఇదే సరైన సమయం అని అంతా అంటున్నారు.

**కార్యకర్తలతో జగన్ :**
సేనతో సేనాని అని ఈ మధ్యనే మూడు రోజుల పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ పరంగా కార్యక్రమాలు నిర్వహించి వారికి బూస్ట్ ఇచ్చారు. పార్టీ గురించి వారికి చెప్పారు. అలాగే క్యాడర్ గురించి తెలుసుకున్నారు. గ్రౌండ్ లెవెల్ లో ఏమి జరుగుతోంది అన్నది ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. దాని వల్ల జనసేనలో కొత్త ఉత్సాహం వచ్చింది. అదే విధంగా వైసీపీ కూడా చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు, కార్యకర్తలతో జగన్ మీటింగులు ఎపుడు అన్న చర్చ అయితే సాగుతూ వస్తోంది.

**ప్రతీ నియోజకవర్గంలోనూ :**
పార్టీకి జీవనాడి క్యాడర్, నాయకులు అన్న వారు పదవులు ఉంటే ఒకలా లేకపోతే మరొకలా ఉంటారు. కానీ ఆరు గాలం పనిచేసేది క్యాడర్. పైగా వారు ఒక్కసారి జెండా పట్టుకుంటే చచ్చేదాకా వదలరు. అంతటి అభిమానం వారి సొంతం. అందువల్ల క్యాడర్ ని గట్టిగా ఉంచుకోవాలి. వారి మన్ననలు పొందాలి. వారిని ఆదరించాలి. టీడీపీ ఎపుడూ చేసే కార్యక్రమం అదే. మరి జనసేన కూడా అదే దారిలో వెళ్తోంది. వైసీపీ కూడా అదే తీరున ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ప్రతీ నియోజకవర్గంలోనూ ఉన్న కార్యకర్తలతో అధినేత నేరుగా భేటీలు వేస్తే గ్రౌండ్ లెవెల్ వాస్తవాలు తెలుస్తాయని అంటున్నారు.

**కోటరీ నుంచి బయటకు :**
జగన్ కి ఓటమి తరువాత కొన్ని తెలిసి వచ్చాయని అంటున్నారు. సర్వేలను నమ్ముకుని చేసిన 2024 ఎన్నికలు పుట్టెని నిండుగా ముంచాయన్నది అర్థం అయింది అని అంటున్నారు. అందువల్ల సర్వేల జోలికి అయితే ఈసారి పోదలచుకోలేదని చెబుతున్నారు ఇది మంచి విషయంగానే పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో కోటరీ నుంచి కూడా జగన్ దూరం అయితే క్యాడర్ తో బంధం గట్టిగా పెనవేసుకుంటే వైసీపీకి మంచి రోజులు వచ్చినట్లే అంటున్నారు. ఈ రోజుకీ కోటరీ జగన్ చుట్టూ ఉందని అంటున్నారు. ఆ పార్టీ నుంచి బయటకు వచ్చిన మాజీ ఎంపీ వి విజయసాయిరెడ్డి వంటి వారు కూడా విమర్శలు దాని మీదనే చేశారు. జగన్ పార్టీ క్యాడర్ ఏమనుకుంటుంది అన్నది తానే స్వయంగా తెలుసుకుని దానికి తగినట్లుగా పార్టీని తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

**పనిమంతులకే పెద్ద పీట :**
మరో వైపు చూస్తే పనిమంతులకు పెద్ద పీట వేయాలని అంతా కోరుతున్నారు. చాలా చోట్ల గత ఎన్నికల్లో పోటీ చేసిన వారికే ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. అయితే వారిలో ఎక్కువ మంది జనంలో రావడం లేదు. ఇక క్యాడర్ కి అందుబాటులో ఉండని వారు ఉన్నారు. ప్రజాదరణ విషయంలోనూ అంతగా గ్రాఫ్ లేని వారు కూడా ఉన్నారని అంటున్నారు. ఇక ప్రజా సమస్యల మీద పార్టీ కోసం పనిచేసే వారిని ఎంపిక చేయకపోతే క్యాడర్ కి నేతలకు మధ్య గ్యాప్ అలాగే కంటిన్యూ అవుతుందని అది చివరికి పార్టీకి ఇబ్బంది తెస్తుందని అంటున్నారు. అందువల్ల ఎవరిని ఇంచార్జిగా చేయాలన్న దాని మీద క్యాడర్ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటే అంతా కలసి పనిచేస్తారు అని అపుడు పార్టీకి పూర్వ వైభవం వస్తుందని అంటున్నారు. మరి ఈ సూచనలు అన్నీ వైసీపీ అధినాయకత్వం ఆలకించి వచ్చే ఎన్నికల నాటికి పార్టీకి ఈ రోజు నుంచే సంసిద్ధం చేయాలని కోరుతున్నారు. ఆ దిశగా ఇప్పటి నుంచే బలమైన అడుగులు పడాలని అంతా కోరుతున్నారు.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

### చేపలు, కోడిగుడ్లు మంచివి

### క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

### వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.
కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.

**చేపలు**
కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**
ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**
కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి



కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది.

లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**
క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి

పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి

స్ట్రెచింగ్ వ్యాయామాలతోనూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**
బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**
మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**
ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# రేర్ ప్లాన్ ను అమలు పరిచిన టాక్సిక్ టీమ్!



అప్పటివరకు కేవలం కన్నడ ప్రేక్షకులకే పరిచయమైన యష్ లైఫ్ ను కెజిఎఫ్ సినిమా ఒక్కసారిగా మార్చేసింది. కెజిఎఫ్2 తర్వాత యష్ రాక్‌స్టార్ కూడా అయ్యారు. ఆ రెండు సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో సక్సెస్ తో పాటూ గుర్తింపును తెచ్చుకున్న యష్ తర్వాత ఏ సౌత్ స్టార్ డైరెక్టర్‌తోనో లేదా బాలీవుడ్ కమర్షియల్ డైరెక్టర్ తోనో సినిమా చేస్తారనుకున్నారు.

### లేడీ డైరెక్టర్‌తో యష్ మూవీ

కానీ యష్ మాత్రం అందరినీ ఆశ్చర్యపరుస్తూ లేడీ డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో ఓ సినిమాను అనౌన్స్ చేశారు. టాక్సిక్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా డ్రగ్స్ నేపథ్యంలో తెరకెక్కనుండగా, గీతూ ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా ఏకకాలంలో ఇంగ్లీష్ లో కూడా రూపొందుతుంది. టాక్సిక్ కోసం పలు హాలీవుడ్ టెక్నీషియన్లు కూడా వర్క్ చేస్తున్నారు.

### 45 రోజుల యాక్షన్ షెడ్యూల్

శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం మేకర్స్ 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ ను ప్లాన్ చేశారని తెలుస్తోంది. ఇది చాలా రేర్ గా జరుగుతూ ఉంటుంది. ఎప్పుడైనా సరే మేకర్స్ ఒకేసారి యాక్షన్ సీన్స్ ను తెరకెక్కించరు. బ్రేక్ తీసుకుంటూ పలు షెడ్యూల్స్ లో యాక్షన్ పార్ట్ ను పూర్తి చేస్తారు కానీ టాక్సిక్ టీమ్ మాత్రం ఈ 45 రోజుల షెడ్యూల్ లోనే కీలకమైన యాక్షన్ సీన్స్ షూటింగ్ ను చేయనున్నట్టు తెలుస్తోంది.

### హాలీవుడ్ స్టంట్‌మాస్టర్ నేతృత్వంలో..

హాలీవుడ్ స్టంట్ మాస్టర్ జేజే పెర్రీ మరియు ఇంకొందరు ఈ షెడ్యూల్ ను మానిటరింగ్ చేస్తున్నారు. కాగా యష్ ఈ సినిమా కోసం చాలా కొత్త లుక్ లోకి మేకోవర్ అయ్యారు. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ పూర్తవగా ఆ అవుట్‌పుట్‌తో మేకర్స్ హ్యాపీగా ఉన్నారు. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో నయనతార, తారా సుతారియా, హుమా ఖురేషి, రుక్మిణి వసంత్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.



ప్రతి లుక్‌ని ఎలా రాక్ చేయడం శ్రీముఖికి తెలుసు



జాన్వీ కపూర్ ఫ్యాషన్ మీరు స్టార్లను చూస్తారు



# నాని.. న్యూ కిర్రాక్ లుక్!

నేచురల్ స్టార్ నాని - టాలెంటెడ్ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ది ప్యారడైజ్ పై రోజు రోజుకి హైప్ పెరుగుతోంది. దసరా వంటి రా రస్టిక్ హిట్ తర్వాత మళ్ళీ ఈ కాంబినేషన్ కలవడం మాస్ ఆడియెన్స్ కు ఫుల్ ట్రీట్ అందుతుందని చెప్పవచ్చు. గ్లోబల్ స్టాండర్డ్స్‌లో సినిమా ప్లాన్ అవ్వడం వల్ల అంచనాలు రెట్టింపయ్యాయి. 2026 మార్చి 26న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ అవ్వబోతున్న ఈ సినిమా నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది. ఇప్పటి వరకు మేకర్స్ రా స్టేట్‌మెంట్ గ్లింప్స్, మొదటి లుక్ పోస్టర్ వదిలారు. అవి సోషల్ మీడియాలో రికార్డ్ స్థాయి రెస్పాన్స్ తెచ్చాయి. ఫ్యాన్స్ మాత్రమే కాదు, ట్రేడ్ వర్గాలు కూడా సినిమాపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. నాని ఈసారి కేరక్టర్ ప్రెజెంటేషన్‌లో కొత్తగా ఏం చేస్తాడా అనేది అందరి ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇక లేటెస్ట్ గా నాని షేర్ చేసిన లుక్ మాత్రం అంచనాలను మరో లెవెల్‌కు తీసుకెళ్లింది. పొడవాటి గడ్డం, స్టైలిష్ బీనీ క్యాప్, కూల్ గ్లాసెస్‌తో నాని కనిపించిన ఈ లుక్ ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. ఆయన ఇంత రగ్డ్ అండ్ మోడర్న్ లుక్‌లో కనిపించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఇది నాని కెరీర్‌లోనే బెస్ట్ లుక్.. ఈ లుక్‌లో ఆయన గ్యాంగ్‌స్టర్ వైబ్ స్పష్టంగా కనిపిస్తోంది.. అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి.

నాని కోసం డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల ప్రత్యేకంగా ఒక బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్ డిజైన్ చేశారని టాక్. ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కి తగ్గట్టే లీన్, మసిల్డ్ బాడీతో కనిపిస్తున్న నాని, తన క్యారెక్టర్‌లో పూర్తిగా మెల్ట్ అయినట్లు కనిపిస్తున్నారు. ఈ లుక్ వెనుక ఉన్న కష్టాన్ని ఫ్యాన్స్ గమనించి ఆయన డెడికేషన్‌ని ప్రశంసిస్తున్నారు. ది ప్యారడైజ్ కథ 1980ల కాలంలోని హైదరాబాదు గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. ఇందులో నాని సరసన కయాదు లోహార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మోహన్ బాబు, రాఘవ జూయల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ స్వరపరుస్తున్నందున, ఆల్బమ్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. మొత్తానికి, నాని కొత్త లుక్‌తో ది ప్యారడైజ్ పై హైప్ మాక్సిమమ్ లెవెల్‌కి చేరుకుంది. ఈ సినిమా నాని కెరీర్‌లో ఒక బిగ్ హిట్ గా నిలుస్తుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. మరి రాబోయే అప్డేట్స్ ఎలాంటి అంచనాలను క్రియేట్ చేస్తాయో చూడాలి.